# తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షుడిగా భాగం హేమంతరావు, ప్రధాన కార్యదర్శిగా పశ్య పద్మ





మెయిన్‌లో


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్ ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

| శుక్రవారం | 28 మార్చి , 2025 | పేజీలు :08 |
|---|---|---|


## ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :



జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రాష్ట్ర రైతు సంఘం 3వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసినందుకు పేరుపేరున ప్రతిఒక్కరికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నామని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ అన్నారు. మాట్లాడుతూ జిల్లా నుండి 5000 పైచిలుకు సభ్యత్వం నమోదు చేయించామని కిందిస్థాయిలో నిర్మాణం లేకపోతే పై స్థాయి కార్యక్రమాలు చేయలేమన్నారు. అ ందుకే ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో సమావేశాలు నిర్వహిస్తామని, మహిళా రైతులు తక్కువ మంది హాజరయ్యారని రాష్ట్రవ్యాప్తంగా 23 లక్షల కమతాలు మహిళల పేరు మీదనే ఉన్నాయని రానున్న జిల్లా, రాష్ట్ర, జాతీయ మహాసభలకైనా మహిళలు పెద్ద ఎత్తున హాజరు కావలని కోరారు. అదేవిధంగా ఏప్రిల్ మాసంలో 9వ తేదిన తలపెట్టదలచిన ఆందోళన కార్యక్రమంలో సంపూర్ణ రుణమాఫీ సంపూర్ణంగా రైతు భరోసా పంట బీమా పథకం ప్రాజెక్టు పూర్తి వివిధ అంశాలపై కేంద్ర కమిటీల పిలుపు మేరకు ఆందోళన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# సర్వర్ డౌన్‌తో లబ్ధిదారుల పడిగాపులు

జగిత్యాల అర్బన్, రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో ఇబ్బందులు పడుతున్న గ్రామస్థులు

కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం లబ్ధిదారులు ఇక్కట్లు

- తహశీల్దార్ కార్యాలయలలో తాగడానికి నీరులేని దుస్థితి




ప్రజాపక్షం/జగిత్యాలరూరల్ : జగిత్యాల మండల కేంద్రంలోని అర్బన్, రూరల్ తహశీల్దార్ కార్యాలయలలో, మీసేవ కేంద్రాల వద్ద కుల,ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం లబ్ధిదారులు పడిగాపులు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడుగు, బల హీన, అట్టడుగు వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకుస్వయం ఉపాధి కల్పించేందుకు ఉద్దేశించిన రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఈ నెల 17 వ తేదీ నుంచి ఏప్రిల్ 5 తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తుంది. కొన్ని ఏండ్ల తర్వాత ఆన్లైన్ ద్వారా స్వయం ఉపాధి దరఖాస్తులు స్వీకరించడంతో యువత భారీ సంఖ్యలో దరఖాస్తులు చేసుకోవడానికి సన్నద్ధమవుతున్నారు.

### తహశీల్దార్ కార్యాలయలలో తాగడానికి నీరులేని దుస్థితి :

రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుకు కావాల్సిన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం జగిత్యాల మండల కేంద్రంలోని అర్బన్, రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో, మీ సేవ కేంద్రాల వద్ద లబ్ధిదారులు బారులు తీరారు. కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల సంబంధించిన సర్వర్ గత నాలుగు రోజుల నుంచి సర్వర్ డౌన్ కారణంగా దరఖాస్తుదారులు తహశీల్దార్ కార్యాలయంలో, మీసేవ కేంద్రాల వద్ద పడిగాపులు కాయల్సిన పరిస్థితి నెలకొంది. ఒకవైపు సర్వర్ డౌన్, మరోవైపు ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో ప్రభుత్వ కార్యాలయంకు వచ్చిన వారికి తాగడానికి కనీసం నీళ్లు లేవని, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొకుంటున్నామని దరఖాస్తుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని జగిత్యాల అర్బన్, రూరల్ తహశీల్దార్ కార్యాలయలలోతాగడానికి నీరు కూడా లేదని, కార్యాలయంకు వచ్చే ప్రజలు గొంతు తడుపుకోవాలంటే కొనుకొని తాగాల్సిందేనని దరఖాస్తుదారులు సదరు కార్యాలయ అధికారుల తీరుపై పలు విమర్శలు చేస్తున్నారు. ఇకనైనా సదరు అధికారులు మేల్కొని ప్రభుత్వ కార్యాలయలకు వచ్చే ప్రజలకు తాగడానికి నీరు ఏర్పాటు చేయాలని దరఖాస్తుదారులు, ప్రజలు కోరుతున్నారు.

## పెండింగ్ లెప్రసీ బిల్లులు చెల్లిస్తేనే సర్వే ప్రారంభిస్తాం

డిఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో ఆశ వర్కర్ల వినతి



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : పూర్తిగా లెప్రసీ బిల్లులు చెలిస్తేనే సర్వే ప్రారంభిస్తామని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ల శ్రీలత అన్నారు. ఈ మేరకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని కోరుతూ డిఎంఅండ్‌హెచ్‌శో కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ 2022, 23, 24 సంవత్సరాల సంబంధించిన బిల్లులు ఇవ్వకుండా ఆశా కార్యకర్తలను చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. లెప్రసీ సర్వే చేస్తున్న ఆశ కార్యకర్తకు ప్రతి సంవత్సరం రూ.1050 చొప్పున రూ. 3150 ఇవ్వాలన్నారు. కేవలం 750 మాత్రమే ఇచ్చి సర్వే చేయాలని మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్ల నుంచి ఆశా వర్కర్లకు వేదింపులు ప్రారంభమయ్యాయన్నారు. అందుకని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూపరిండెంట్ పూర్తిగా పెండింగ్ లెప్రసీ

తరువాయి 4లో

## కోటి రూపాయలకు టోకరా పెట్టిన బిజెపి మహిళ నేత

బిజెపి జిల్లా అధ్యక్షుడికి బాధితులు ఫిర్యాదు



ప్రజాప్రక్షం/నిజామాబాద్ప్రతినిధి : జిల్లా కేంద్రానికి చెందిన ఓ మహిళ బీజేపీ నాయకురాలు కోటి రూపాయలకు టోకరా వేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. తన సమీప బంధువుల వద్ద వడ్డీ ఆశ చూపి కోటి రూపాయలకు టోకరా వేయటంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంబంధిత పోలీసులు ఫిర్యాదుపై స్పందించకపోవటంతో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారికి గురువారం ఫిర్యా దు చేశారు. నగరంలోని పూసాలగల్లీకి చెం దిన బీజేపీ మహిళా నాయకురాలు తన బం ధువుల దగ్గర అధిక వడ్డీలు చెల్లిస్తామని ఆశ కల్పించి తీసుకున్న డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయటంతో బాధితులు నగరంలోని 1వ టౌన్, 2వ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు స్పందించకపోవటంతో నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డికి ఫిర్యాదు చేసి తమ గోడును వెల్లబోసుకున్నారు. అక్కడ కూడా న్యాయం జరగడంతో సదరు మహిళ నాయకురాలిపై అర్బన్ ఎమ్మెల్యే బీజేపీ జిల్లా అధ్యక్షునికి ఫిర్యాదు చేసి తమకు న్యాయం చేయాలని వేడుకున్నా రు. పార్టీ పేరు చెప్పి తమని బెదిరింపులకు పాల్పడుతుందని సదరు మహిళపై పార్టీ పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నగర అభివృద్ధిపై దృష్టి సారించాలి

కలెక్టర్ పమేలా సత్పతి



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : అధికారులు కరీంనగర్ నగర అభివృద్ధిపై దృష్టి సారించాలని కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ బడ్జెట్‌తో పాటు వివిధ అంశాలపై జిల్లా కలెక్టర మున్సిపల్ కార్పోరేషన్ ప్రత్యేక అధికారి పమేలా సత్పతి సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో గురువారం ఈ సమావేశం జరిగింది. బడ్జెట్ ఆదాయ వ్యయాల అంచనా నివేదికలను కలెక్టర్ కలెక్టర్ పరిశీలించారు. ఆదాయ మార్గాలకు , ఖర్చు తగ్గింపుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి విభాగం వారీగా గత ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కేటాయింపు, ఖర్చు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం పలు అంశాలపై మాట్లాడుతూ దుకాణదారులు, వ్యాపారస్తులందరూ మున్సిపల్ నుంచి ట్రేడ్ లైసెన్స్ కచ్చితంగా తీసుకునేలా చూడాలన్నారు. నగరంలోని పలు జంక్షన్ల అభివృద్ధికి బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నగరంలో పచ్చదనం ఉండేలా మొక్కల పెంపకం, సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రకటనలు, హోర్డింగ్‌ల ద్వారా వచ్చే ఆదాయంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఎల్‌ఆర్‌ఎస్ స్కీమ్ గడువు ముగుస్తున్నందున ధరఖాస్తుదారులను అప్రమత్తం చేయాలని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో నగరంలోని పలు హోటళ్లు, ఆహార తయారీ కేంద్రాలలో తనిఖీలు నిర్వహించాలన్నారు. ఆహార నాణ్యత పాటించని ఆహార తయారీ కేంద్రాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ సువార్త, డిప్యూటీ కమిషనర్లు స్వరూపారాణి, ఖాదర్ మోహినుద్దీన్, సూపరిండెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్, టౌన్ ప్లానింగ్ ఏసిపిలు వేణు, బషీర్, ఈఈలు యాదగిరి, సంజయ్‌లు పాల్గొన్నారు.

# బిసి నిరుద్యోగ యువత దరఖాస్తులు

## జిల్లా బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్** : ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బిసి నిరుద్యోగ యువత దరఖా స్తులు చేసుకోవాలని జిల్లా బిసి అభివృద్ధి అధికారి జే. రంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో బిసి వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం ఫోటో, స్టడీ సర్టిఫికెట్, మొబైల్ నెంబర్, రవాణా రంగ పథకాల కోసం శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాల కోసం పట్టాదార్ పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, హానీ కలిగించే సమూహ ధృవీకరణ పత్రాలతో ఆన్‌లైన్ నందు దరఖాస్తుల సమర్పిం చాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల నిరుద్యోగ బిసి యువత ఆన్‌లైన్ పోర్టల్ https://tgobmm snew.cgg.gov.in వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. యువత మరిన్ని వివరాలకు గ్రామీణ ప్రాంతాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని, పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ కమిషనర్ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి పేర్కొన్నారు.

# జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

**ప్రజాపక్షం/రామడుగు :** తెలంగాణ రాష్ట్ర హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆద్వర్యంలో 46వ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్స్ బాయ్స్ హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్ 2024–25లో కరీంనగర్ జట్టు ప్రథమ స్థానం సాధించి జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ జట్టు తరపున రామడుగుకు చెందిన (ఢిల్లీ డిఫెన్స్‌లో మొదటి సంవత్సరం చదువుతున్న) నీలం సాయిరాం క్రీడాకారుడు అత్యంత ప్రతిభ కనబరిచి ఈ నెల 26 నుంచి 30 వరకు బీహార్‌లో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బాసరవేణి లక్ష్మణ్‌లు తెలిపారు. ఎంపిక పట్ల డివైఎస్‌వో శ్రీనివాస్‌గౌడ్,ఒలంపిక్ అసోసియేషన్ అధ్య క్ష కార్యదర్శులు నందెల్లి మహిపాల్, జనార్దన్, పేటా అధ్యక్ష కార్యదర్శులు , వైస్ ప్రెసిడెంట్ కాసర్ల ఆనంద్ కుమార్, రమణారావు, ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రభాకర్, కోచ్ మూల వెంకటేష్, ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ సంఘ బాధ్యలు పెద్దపల్లి కన్వీనర్ సురేందర్, సిరిసిల్ల జె.కృష్ణమూర్తి, జగిత్యాల కన్వీనర్ పెద్దబోయిన శ్రీనివాస్, ప్రేమ్, విద్యాసాగర్, సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.



# రాజ్యాంగ పరిరక్షణకు పాదయాత్ర

## కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్



**ప్రజాపక్షం/కొత్తపల్లి :** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జై బాపు, జై భీం, జై సంవిధాన్ నినాదంతో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఏప్రిల్ 2వ తేదీ నుంచి 10 వ తేదీ వరకు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను విజయవంతం చేయాలని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర హోంశాఖ హోదాలో అమిత్ షా అంబేద్కర్‌ను అవమానపరిచేలా వ్యాఖ్యలు చేసి రాజ్యాంగ హక్కులను కాలరాసేలా వ్యవహరించారన్నారు. రాజ్యాంగ పరిరక్షణపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తూ ప్రతికార్యకర్త కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన, చేస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, కొత్తపల్లి మండల అధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్, కొత్తపల్లి టౌన్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సిరిపురం నాగ ప్రసాద్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రావణ్ నాయక్, కొత్తపల్లి మండల గ్రామాల అధ్యక్షులు, కొత్తపల్లి డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు




**ప్రజాపక్షం/గంగాధర :** మాజీ సర్పంచులను ముందస్తు అరెస్టు చేసి గంగాధర పోలీసు స్టేషన్‌కు తరలించారు. కాగా ఎటువంటి ఆందోళలనలు ప్రకటించకుండానే ముందస్తుగా అరెస్టు చేయడమేమిటని మాజీ సర్పంచులు మండిప డుతున్నారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు నాలుగైదు సార్లు తాజా మాజీ సర్పం చులను, నాయకులను అరెస్టు చేశారంటూ వాపోతున్నారు. ఈ సంధర్బంగా రాష్ట్ర మాజీ సర్పంచుల జేఏసీ కార్యవర్గ సభ్యుడు శ్రీమల్ల మేఘరాజు మాట్లాడుతూ తాజా మాజీ సర్పంచులకు, బిఆర్ఎస్‌వి నాయకులకు కాంగ్రెస్ లోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భయపడుతోందన్నారు. పరిపాలన వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ అసెంబ్లీ సమావేశాలలో ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. పెండింగ్ బిల్లులు ఇప్పించకుండా మాజీ సర్పంచులకు తీవ్రంగా అన్యాయం చేస్తూ దుర్మార్గపు పాలన కొనసాగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ మంత్రులు మాటలతో మభ్యపెడుతూ కాలం గడుపుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వం కళ్లు తెరిచి మాజీ సర్పంచులు ఆందోళనలు చేయకముందే తక్షణమే పెండింగ్ బిల్లులు మంజూరు చేసి గ్రామాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మాజీ సర్పంచులంతా ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వంపై భారీ ఎత్తున ఉద్యమానికి సిద్దంగా ఉన్నామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పాతర పెడతామని హెచ్చరించారు. అరెస్టులతో మానసికంగా దెబ్బతీయం అన్యాయమని, ఇది ప్రభుత్వానికి తగదన్నారు. గంగాధర మాజీ సర్పంచ్ మడ్లపల్లి గంగాధర్, నారాయణపూర్ మాజీ సర్పంచ్ ఎండి నజీర్ , బిఆర్ఎస్ మాజీ సర్పంచులు పొట్టాల కనుకయ్య, కొంకటి శంకర్ తదితరులు అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

# ఇబ్బందులను తొలగించండి



## ఆర్థో, జనరల్ ఒపిలలో ఇబ్బందులు లేకుండా వైద్యం అందించండి

### -ఎఐటియుసి నాయకుల డిమాండ్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి** : సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లో ఉన్న ఏరియా హాస్పిటల్ లో వైద్యం కోసం వచ్చే పేషేంట్లు హాస్పిటల్‌లో ఆర్థో ఓపీ, జనరల్ ఓపీ గదులు దగ్గరగా ఉండడంతో క్యూలైన్‌లో పేషేంట్లు అనేక ఇబ్బం దులు పడుతున్నారని, వెంటనే హాస్పిటల్ యాజమాన్యం ఈ ఒపి గదులను ఒకే చోట కాకుండా వేరే చోటికి మార్చి వారి ఇబ్బందులను తొలగించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపా ధ్యక్షులు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను లు ఒక ప్రకటనలో యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని గత కొన్ని నెలల క్రితం యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి మాట్లాడడం జరిగిందని, కాని అధికారులు ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఆర్థో, జనరల్ ఓ.పి లకు వచ్చే పేషేంట్లు క్యూ లైన్ లో ఇరుకుగా ఉంటూ అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు, సింగరేణి యాజమాన్యం స్పందించి ఓపీ గదులలో ఏదో ఒక దానిని ఇతర చోటకు మార్చి ఔట్ పేషెంట్ లకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసు కోవాలని వారు డిమాండ్ చేశారు.

# ఎఐటియుసి ఆర్‌జి–వన్ డిపార్ట్‌మెంట్ ఇన్‌చార్జిగా సయ్యద్ సోహెల్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** గుర్తింపు సంఘం ఎఐటియుసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్జీవన్ డిపార్టుమెంట్ ఇన్‌చార్జిగా బ్రాంచి ఆఫీస్ బేరర్ సయ్యద్ సోహెల్ ని నియమించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నా రు. బుధవారం గోదావరిఖని భాస్క ర్‌రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ నెల 22 న జరిగిన సమావేశంలో కేంద్ర కమిటీ అద్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్యలు ముఖ్య అతిథులుగా హాజరై ఈ నియామాకాన్నీ నిర్ణయించారని వారు తెలిపారు. సయ్యద్ సోహెల్ కార్మికుల పలు సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళేందుకు ఎఐటియుసి ఆర్జీవన్ బ్రాంచికి అనుసంధానంగా ఉంటాడని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మే31వరకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువు పొడిగింపు

## జిల్లా ఇన్‌చార్జి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్** : 2024–25 విద్యా సంవత్సరంలో పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ల దరఖాస్తు గడువు మే 31 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా ఇంచార్జి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ గురువారంతెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న అర్హులైన ఎస్సి, ఎస్టీ ,బీసీ, ఈబీసీ, మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల్లోనీ విద్యార్థిని, విద్యార్థులు అందరూ వారి అర్హతలను బట్టి ఉపకార వేతనాలను https://telanganaep ass.cgg.gov.in వెబ్ సైట్‌లో మే 31లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా ఆయా కళాశాల ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని జిల్లా ఇంచార్జి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ ఆ ప్రకటనలో కోరారు.


# చేతిపంపుకు మరమ్మతులు



**ప్రజాపక్షం/ముత్తారం :** వేసవి కాలంలో తాగు నీటి ఎద్దడిని నివారించేందుకు జిల్లా అధికార యంత్రాంగం గ్రామాల్లో ఎక్కడ తాగు నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యేక కార్యచరణ తీసుకుంటున్నారు. కానీ సుమారు ఎన్నో నెలలుగా చేతి పంపు చెడిపోయిన మరమ్మత్తులు చేపట్టని దుస్థితి నెలకొంది.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం హరిపురం గ్రామంలోని కుర్మా వాడలో చెడిపోయిన చేతిపంపుకు మరమ్మతు చేపట్టడం లేదని ఆ కాలనీవాసులు అధికా రుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసవికాలంలో తమ కాలనీలో ఉన్న ఒక్క చేతి పంపు చెడిపోయి సుమా రుగా సంవత్సరం కాలం అవుతున్నప్పటికీ చేతిపంపు మాత్రం మరమ్మతుకు నోచుకోవడం లేదని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెడిపోయిన చేతిపంపుకు మరమ్మతులు చేపట్టాలని ఆ కాలనీ వాసులు కోరుతున్నారు.

# వింత వ్యాధులతో వీధికుక్కల మరణాలు

## - బయటకు వెళ్లేందుకు జంకుతున్న గ్రామస్తులు



**ప్రజాపక్షం/ముత్తారం** గామస్తులు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి, అడవి శ్రీరాంపూర్, ముత్తారం, ఓడేడ్ గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లో వింతవ్యాధితో వీధికుక్కలు మరణిస్తున్నాయి. వారం రోజుల వ్యవధిలో..20 కుక్కలు చనిపోవడం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. ఆందోళనతో వీధి కుక్కలు చనిపోవడంతో చిన్న పిల్లలను బయటకు పంపేందుకు గ్రామస్తులు బయపడుతున్నారు. వింత వ్యాధి సోకిన వీధి కుక్కలు గ్రామస్తులను కరిచినట్లయితే వ్యాధి సోకుతుందని భయం ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

# చల్లంగా చూడమ్మా..పోచమ్మ



**ప్రజాపక్షం/ముత్తారం** : చల్లంగా చూడమ్మా పోచమ్మ తల్లి అంటూ డప్పు చప్పులతో, శివసత్తుల పూనకాలతో పోచమ్మ తల్లికి మేక పిల్లలను, కోళ్లను బలిచ్చుకుంటూ, కొబ్బరికాయలు కొట్టి అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో ఉన్న పోచమ్మ తల్లి ఆలయంలో గురువారంఓడేడు,ముత్తారం గ్రామాలకు చెందిన గ్రామస్తులు గురువారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు మాట్లాడుతూ పోచమ్మ తల్లికి ఆనవాయితీగా ప్రతి సంవత్సరం మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని ఆ తల్లి ఆశీర్వాదంతో పిల్లాపాపలు, పాడిపంటలు సమృద్ధిగా పండి అందరూ ఆయురారోగ్యాలతో ఉంటామని నమ్మకమని అందుకే ప్రతి సంవత్సరం పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు.

## వైన్స్‌లో చోరీ




**ప్రజాపక్షం/శంకరపట్నం :** మండల పరిధిలోని మొలంగూర్ క్రాస్ రోడ్ వద్ద ఉన్న దుర్గా వైన్స్ షాపులో చోరీ జరిగినట్లు వైన్‌షాప్ యజమాని గాజుల శ్రీనివాస్ తెలిపారు. వివరాల ప్రకారం బుధవారం రాత్రి వైన్‌షాప్‌కు తాళాలు వేసి యధావిధిగా ఇంటికి వెళ్లారు. గురువారం ఉదయం షాప్ తెరిచి లోనికి వెళ్లి చూడగా వైన్స్ పై కప్పును ఇనుప రేకును కట్ చేసి అందులో నుంచి దొంగలు లోపలికి దూరి క్యాష్ కౌంటర్‌ను పగలకొట్టి అందులో ఉన్న కొంత డబ్బు, మద్యం సీసాలను, సిసి కెమెరా డివిఆర్‌ను దొంగిలించినట్లు తెలిపారు. చోరీ సమాచారాన్ని కేశవపట్నం పోలీసులకు అందించడంతో ఎస్సై కొత్తపెల్లి రవి ఘటన స్థలాన్ని చేరుకుని చోరీ జరిగిన తీరును పరిశీలించి క్లూస్ టీంను పిలిపించి నమూనాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** 1994–95 సంవత్సరంలో పదవ తరగతి చదివిన స్నేహితులు అందరూ గత 14 రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన ముత్యాల కనకయ్య అనే చిన్ననాటి స్నేహితుని కుటుం బానికి పదవ తరగతి చదివిన మిత్రులందరు కలిసి రెండు రోజులలో రు.1,00,000/ ఒక లక్ష రూపా యలను జమ చేసి అ నగదును చిన్ననాటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. అదే విధంగా మిత్రుని చిన్న కుమారుడిని 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు నోబెల్ స్కూల్లో ఉచితంగా చదివించడానికి నోబెల్ స్కూల్ కరస్పాండెంట్ ఎర్రోజు మోహన్ రాజ్ ముందుకు వచ్చారు. కాకతీయ టెక్నో స్కూల్ కరస్పాండెంట్ శ్రీధర్, శ్రీకాంత్, రాజేందర్ సింగ్, దయాకర్, ఇను గంటి సంతోష్ రావు, సత్యం, మనోహర్, బజ్జూరి సురేష్, మహేందర్, రజనీకాంత్‌తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడి మృతి బాధాకరం

**ప్రజాపక్షం/ముత్తారం :** మంచికి మారుపేరుగా ఉన్న రాజ్ కుమార్ మరణం చాలా బాధాకరమని పలు పార్టీల నాయకులు అన్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రానికి చెందిన రొయ్యల రాజ్ కుమార్ ముత్తారం మండల పరిధిలో (తెలంగాణ తేజ) పత్రిక విలేకరిగా పనిచేస్తున్నారు.కాగా ఈనెల 17వ తేదీన పురుగుల మందు సేవించారు. కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స అందించిన అనంతరం పెద్దపల్లి ఎక్కడినుండి హైదరాబాదులో ఓ ఆస్పత్రిలో చేర్పించి వైద్య చికిత్సలు అందిస్తున్నారు. ఆరోగ్యం గురువారం క్షీణించి పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిపారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంప్లాయిస్ జెఎసి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** నూతనంగా నియమితులైన కరీంనగర్ జిల్లా టిజిఇజేఏసీ (ఎంప్లాయిస్ జేఏసీ) స్టీరింగ్ కమిటీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కన్వీనర్ మడిపల్లి కాళీచరణ్ గౌడ్‌ల ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని మర్యాదపూర్వకంగా వారి చాంబర్‌లో కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సంధర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పలు సమస్యలు ప్రస్తావించి సమస్యల సాధనకు కలెక్టర్ సహకారం అందించాలని కోరారు. జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి నాయకులను పరిచయం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా జిల్లా అభివృద్దిలో భాగస్వాములమవుతున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ సమర్ధవంతంగా అమలు చేసి జిల్లా పాలన యంత్రాంగానికి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు వచ్చే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఆటంకాలు ఏర్పడితే ఉద్యోగుల న్యాయపరమైన సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువస్తామని తెలిపారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగుల నరసింహస్వామి, జేఏసీ కో చైర్మన్‌లు కరుణాకర్ రెడ్డి (పిఆర్‌టియు), కట్ట రవీంద్రచారి (ఎస్టీయు), తూముల తిరుపతి (డిటిఎఫ్), పెద్ది విజయ్, ముల్కల కుమార్ (యుటిఎఫ్), శశిధర్ శర్మ (జిజిఎల్‌ఏ), డా.శ్రీనివాస్‌రెడ్డి (డిజిసిజిటిఏ), కోట రామస్వామి (నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం), మోసం అంజయ్య (పెన్షనర్ అసోసియేషన్), పెండ్యాల కేశవరెడ్డి (పెన్షనర్ల అసోసియేషన్), ఖాజా మంజూర్ అలీ( టిఆర్‌టిఎఫ్), గోనె శ్రీనివాస్ (టిపిఆర్టీయు), గంప చంద్రశేఖర్ (టిటియు), కోశాధికారి సంగెం లక్ష్మ ణ్‌రావు, కార్యదర్శులు బిక్షపతి (సిటివో), అరవింద్ రెడ్డి (టిజివో సెక్రటరీ) తదితరులున్నారు.

## తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి

### డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్




**ప్రజాపక్షం/ముత్తారం :** తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధతో తాగునీటి సరఫరా ప్రతిరోజు నిర్వహించాలని డివిజనల్ పంచాయతీ అధికారి కే. సతీష్ కుమార్ అన్నారు.గురువారం పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఒడేడు గ్రామంలో పారిశుద్ధ్య పనులు పరిశీలించి పంచాయతీ కార్యదర్శి సంధ్య కి సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు. అలాగే గ్రామపంచాయతీ కార్యాలయం లోని పలు రికార్డులను తనిఖీ చేశారు.గ్రామంలో నిరంతరం ప్రతి ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేయాలని ఎస్డబ్ల్యూఎం షెడ్డు లో సెగ్రేషన్ ప్రక్రియ జరిగిన వారికి కంపోస్ట్ తయారు చేయాలని అలాగే ప్లాస్టిక్, డ్రై వేస్ట్ ను అమ్మి వాటి ద్వారా వచ్చిన డబ్బులను గ్రామపంచాయతీ ఖాతాలో జమ చేయాలన్నారు. గ్రామంలో 100% ఇంటి పనుల వసూలు ఈ నెల చివరి కల్లా పూర్తి చేయాలన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు మొదటి ప్రాధాన్యతగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఇంటికి వెళ్లి యజమానిని సంప్రదించి రెగ్యులర్ చేసుకునేటట్టుగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. పరిశుద్ధ కార్యక్రమాలు నిర్వహణ, గ్రామంలో తాగునీటి ఎద్దడి రాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ పారిశుద్ధ కార్యక్రమాలు ఫాగింగ్ చేయించడం, బ్లీచింగ్ చల్లించడం క్లోరినేషన్ తదితర పనులను నిరంతరం జరిగే విధంగా చూడాలని అన్నారు. తమ సూచించిన ఆదేశాల పట్ల నిర్లక్ష్యం ప్రదేశించినట్లయితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్ అన్నారు.

## చందయ్యపల్లెను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలి

### రేషన్ షాపు ఏర్పాటు చేయాలి

### - కలెక్టర్ కు జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు కిషన్ రెడ్డి విజ్ఞప్తి


ADLURI LAXMAN KUMAR
Dharmapuri Constituency
Jagtial District

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** 1995 లో గ్రామపంచాయతీగా ఏర్పాటు కాబడ్డ బుగ్గారం మండలం చందయ్యాపల్లెను రెవెన్యూ గ్రామ౦గా ఏర్పాటు చేయాలనీ జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి జగిత్యాల జిల్లా కలెక్టర్ కు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అప్పుడు బుగ్గారం గ్రామపంచాయతీ నుండి చందయ్యాపల్లె వేరు చేయబడి కొత్త గ్రామపంచాయతీ గా ఏర్పడిందని కిషన్ రెడ్డి తెలిపారు.గత ఆగస్టు నెలలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ దృష్టికి తీసుకుపోగా రెవెన్యూ అధికారులకు చెప్పిన నేటికీ అధికారుల స్పందన లేదని కిషన్ రెడ్డి తెలిపారు. భూముల క్రయ, విక్రయాలు రైతులు చేసినప్పుడు రిజిస్ట్రేషన్ ఫీజుల రూపంలో వచ్చే ఆదాయంతో పాటు మైనింగ్, ఇసుక, రెవెన్యూ ఆదాయం పాత పంచాయతీకే వెళ్తుందని దాంతో ఆదాయం లేక చందయ్యాపల్లె పంచాయతీ వెల వెల బోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.అంతే కాకుండా చందయ్యాపల్లెలో రేషన్ షాపు లేదని ప్రజలు చిన్నపూర్ వెళ్లి రేషన్ సరుకులు తీసుకువస్తున్నారని దీనికోసం పలుమార్లు అధికారులకు విన్నవించిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అన్న చందంగా ఉందని పేర్కొన్నారు. పరిపాలన సౌలభ్యం కోసమే నూతన గ్రామపంచాయతీ లు ఏర్పాటు చేసినప్పటికి మౌలిక సౌకర్యాలతో పాటు అభివృద్ధి, ఆదాయ మార్గాలు ప్రభుత్వం చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చందయ్యాపల్లెలో ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల కోసం గ్రామంలోనే పోలింగు బూత్ ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, బుగ్గారం వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవడం ఇబ్బంది అవుతుందని ఈ విషయంలో ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మ ణ్ కుమార్ చొరవ చూపాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పిదప పరకాల నియోజకవర్గం ఆత్మకూర్ మండలంలోని అక్కంపేటను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేసిందని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.చందయ్యాపల్లెలో రేషన్ షాపు, పోలింగ్ బూత్ ఏర్పాటు చేయడంతో పాటు రెవెన్యూ గ్రామంగా ప్రభుత్వం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కిషన్‌రెడ్డి కలెక్టర్ ద్వారా ప్రభుత్వా న్ని కోరారు. నూతనంగా ఏర్పడ్డ గ్రామపంచాయతీల్లో రేషన్ షాపులు, రెవెన్యూ గ్రామాలుగా ప్రభు త్వం ఏర్పాటు చేయాలనీ ముఖ్యమంత్రినీ కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఆటోకింద పడి ఒకరి మృతి



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండలంలోని రాజన్నపేట కిష్టునాయక్ తండాకు చెందిన శివరాత్రి లింగం కుమారుడు కొండగట్టుకు వెళ్లి మరల తిరుగు ప్రయాణం తన తల్లి విజయతో కలిసి సాయికృష్ణ ఆటోలో వస్తున్నారు. అదే ఆటోలో పరిమితికి మించి ప్రయాణం చేస్తుండటంతో టాప్‌పై సాయికృష్ణ కూర్చు న్నారు. ఘాట్‌రోడ్డు కావడంతో ఆటో డ్రైవర్ ఆకస్మికంగా బ్రేక్‌ను వేయడంతో పైన కూర్చున్న ఇద్దరు అదే ఆటో కింద పడగా సాయికృష్ణ అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు.

## రాజ్యాంగ విలువలు ప్రతి ఒక్కరికీ తెలపాలి

### ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు పసునూటి అన్వేష్



**ప్రజాపక్షం/ఇల్లందకుంట :** ఇల్లందకుంట మండల కేంద్రంలో ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు పసునూటి అన్వేష్ ఆద్వర్యంలో గురువారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షునిగా 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా 75 సంవత్సరాలు రాజ్యాంగం పూర్తి చేసుకున్నందున ప్రతి గడపకి రాజ్యాంగం యొక్క విలువ తెలియజేసేందుకు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రాజ్యాంగం విలువను ప్రతి ఒక్కరికీ తెలియజేసేలా మండలంలోని 18 గ్రామాలలో పాదయాత్ర చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ నాయకులు బాబర్, నాగరాజు, వంశీ, శివ, రాజ్ కుమార్, అరుణ్ తదితరులున్నారు.

## ఏప్రిల్ 2 నుంచి రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

### హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్




**ప్రజాపక్షం/ఇల్లందకుంట :** ఎఐసిసి పిలుపు మేరకు ఏప్రిల్ 2 నుంచి తలపెట్టిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పిలుపునిచ్చారు. గురువారం ఇల్లందకుంట మండల కేంద్రంలో పాదయాత్రకు సంబంధించిన మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మా ట్లాడుతూ దేశంలో బిజెపి రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ పార్లమెంటు సాక్షిగా అమిత్‌షా అవమా నించేలా మాట్లాడారని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు హానిక రమన్నారు. బిజెపి అవలంభిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలను దేశమంతటా వివరించాలన్నారు. ప్రతి వీధిలో పాదయాత్ర ద్వారా ప్రజలకు తెలియజేయాలని కోరారు. రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యమని, అందుకు రాహుల్ గాంధీ పాదయాత్ర నిదర్శనమని అన్నారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## ఎడ్ల రవి స్మారక క్రికెట్ పోటీలు ప్రారంభం



**ప్రజాపక్షం/గంగాధర :** గంగాధర మండల కేంద్రంలో ప్రీమియర్ లీగ్ సీజన్ 5లో భాగంగా ఎడ్ల రవి స్మారక క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎడ్ల అనిల్, అనూస్‌లు ప్రారంబించారు. గురువారం విక్రమ్ వైల్డ్ వార్స్, ఏకేమ్ వారియర్స్ మద్య హోరాహోరీ మ్యాచ్‌లో విక్రమ్ వైల్డ్ వార్ టీం గెలుపొందింది. గంగాధరలో పది రోజుల పాటు క్రికెట్ పోటీలు జరగనుండగా తొమ్మిది టీంలు పాల్గొననున్నాయి. గెలుపొందిన విజేతలకు రూ.20 వేలు, రెండవ విజేతకు రూ.10 వేలు, మూడవ బహు మతి గా రూ.5 వేలు, నాలుగో బహుమతిగా రూ.5 వేలు అందజేయ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్ర మంలో శ్రీహరి, బాచి, ఠాగూర్, రాజు, విక్రమ్, హరీష్, ప్రవీణ్, తిరుపతి, మహేష్, సాయి, బిట్టు , హర్ష రాజు తదితర క్రీడాకారులున్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన మెంత్రి శ్రీనివాస్ గత కొద్దిరోజుల క్రితమే అనారోగ్యంతో మృతిచెందగా మృతుని కుటుంబానికి గురువారం ఓడేడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి గౌడ్ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యాన్ని మృతుడు శ్రీనివాస్ తండ్రి సారయ్యకు అందజేశారు. వారి వెంట నరాల మల్లయ్య, రత్న కొమురయ్య, రత్న సమ్మయ్య, రత్న రాజయ్య తో పాటు తదితరులున్నారు.

# ఆ కులస్తులకు ప్రత్యామ్నాయ పేర్లు ఇవ్వాలి

## -టిబిసి జెఎసి అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** బుడబుక్కల,పిచ్చకుంట్ల,దొమ్మరి ,వీరభద్రీయ,వంశ రాజ్ కులాల వారు వారి కులాల మార్పు కోసం పెట్టుకున్న వినతిని ఆమోదించాలని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ను కోరారు.గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో గాంధీ నగర్ లో దొమ్మర కులస్తుల సంఘ భవనంలో బీసీ సంక్షేమజిల్లా అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలోబీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు ఆయా కులాల మార్పు ఆమోదించాలని టీబీసీ జేఏసీ తరపున వినతిపత్రం సమర్పించారు. అనంతరం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్,తిరుమలగిరి సురేందర్,బాలలక్ష్మి లను టీ బీసీ జేఏసీ తరపున ఘనంగా సన్మానించారు. అనం తరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ దొమ్మర కులస్తుల స్థితి గతులతోపాటు పిచ్చకుంట్ల, బుడ బుక్కల, వంశ రాజ్ ,వీరభద్రీయ, దొమ్మర, కులాల వారు విద్యాలయాలు,ఉద్యోగ స్థలాల్లో ,కార్యాలయాల్లో పిలుచుకోవడానికి ఇబ్బందులు పడుతున్న దయనీయ పరిస్థితులను వివరిస్తూ వారి కులాల పేర్లు మార్చాలని తమ అసోసియేషన్ అభిప్రాయంను బీసీ కమిషన్ కు హరి ఆశోక్ కుమార్ వెల్లడించారు. రాష్ట్రం లో మున్నూరు కాపు కులాన్ని బీసీ డి గ్రూపు నుంచి బీసీ ఏ గ్రూపు కు మార్చాలని తగు స్థితిగతుల ను పేర్కొంటూ మరో వినతిపత్రం బీసీ కమిషన్ చైర్మన్ కు అందజేశారు. అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించడం పట్ల హరి ఆశోక్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలుపుతూ చట్టబద్ధతకు ప్రభుత్వం కృషి చేయాలని కోరా రు.కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల జిల్లా గౌరవ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దిండిగాల విఠల్,జగిత్యాల నియోజకవర్గ బీసీ జేఏసీ అధ్యక్షుడు పుప్పాల నర్సింగరావు,జిల్లా మహిళా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ,తదితరులు పాల్గొన్నారు.

# అంజన్నను దర్శించుకున్న బిసి కమిషన్ చైర్మన్



**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయ స్వామి వారిని గురు వారం ఉదయం తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం చేసి శ్రీ స్వామి వారి తీర్థం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి కమిషన్ సభ్యులు జయప్రకాష్, సురేంధర్, ఆర్‌డివో, డిపివో , మల్యాల తహసీల్దార్ , ఇవో శ్రీకాంతరావు, పర్యవేక్షకులు చంద్రశేఖర్, హరిహరనాథ్, అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్పీడ్ బ్రేకర్‌లు ఏర్పాటు



**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు దిగువన గల బస్టాండ్ చౌరస్తాలో రోడ్డు ప్రమాదాల నివారణకు జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు స్పీడ్‌బ్రేకర్లను స్థానిక ఎస్‌ఐ నరేష్ కుమార్, సిబ్బందితో కలిసి రెండువైపులా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. స్పీడ్ బ్రేకర్‌ల ఏర్పాటును స్థానికులు, ప్రయాణీకులు, పోలీసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నీలం రవి తదితరులు పాల్గొన్నారు.

# భారత సైన్యంలో ఉద్యోగం



**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం తక్కళ్లపెల్లి గ్రామానికి చెందిన కొత్తురి నరేంధర్ భారత ఆర్మీలో జనరల్ డ్యూటీ విభాగంలో ఉద్యోగం సాధించారు. పదవ తరగతి అర్హతతో భారత ఆర్మీలో జనరల్ డ్యూటీ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి గురువారం సాయంత్రం ఫలితాలు విడుదలయ్యాయి. నరేంధర్ ఆర్మీలో జీడి ఉద్యోగం సాధించినట్లు పీఈటీ గంగాసాగర్ తెలిపారు. నరేంధర్ తల్లి అంజవ్వ బీడీ కార్మికురాలు, తండ్రి హనుమయ్య కూలి పనిచేస్తుంటారు. ప్రస్తుతం జగిత్యాల జిల్లా నలంద డిగ్రీ కళాశాలలో డిగ్రి చదువుతన్నాడు. నరేంధర్ ఇంటర్ మల్యాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో , పదవ తరగతి తక్కళ్లపెల్లి జడ్‌పి హెచ్ పాఠశాలలో చదివారు.

# మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** పెండింగ్ బిల్లులు చెల్లించాలని అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న మాజీ సర్పంచులను గొల్లపల్లి పోలీసులు గురువారం ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పలువురు సర్పంచులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామపంచాయతీలలో అప్పులు చేసి అభివృద్ధి పనులు చేపట్టిన తమకు బిల్లులు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు .రోజురోజుకు చేసిన అప్పులకు వడ్డీలు పెరుగుతూ ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు .తమ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్దామని బయలుదేరితే ముందస్తు అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.అక్రమ అరెస్టులు నిలిపివేసి పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు .అరెస్టు కాబడిన వారిలో శ్రీరాములపల్లి,చందోలి ,రాపల్లి ,వెంగలాపూర్ గ్రామాల మాజీ సర్పంచులు నేరెళ్ల గంగారెడ్డి ,అలిశెట్టి రవీందర్ ,నల్ల శ్యామ్ ,బల భక్తుల కిషన్ ఉన్నారు.

# వైభవంగా శ్రీరామలింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** తెలుగు సంవత్సరాది ఉగాదిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూరు గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆరు రోజులపాటు జరుగు జాతర ఉత్సవాలలో భాగంగా మొదటిరోజు గురువారం ,రామలింగేశ్వర స్వామి కళ్యాణ మ హోత్సవాన్ని కనుల పండుగగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ దాసరి తిరుపతి గౌడ్ మంగవ్వ దంపతులు స్వామి ,అమ్మవారికి పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించారు . మేళ తాళాలతో స్వామివారిని అమ్మవారిని గజవాహనంపై ఎదుర్కోలు నిర్వహించి కళ్యాణ మండపానికి తోడ్కొని వచ్చారు. ఆలయ అర్చకులు గణేష్ శర్మ ఆధ్వర్యంలో ,వేద పండితులు నవీన్ శర్మ ,భాస్కర్ శర్మ ,వేద మంత్రోచరణలతో శాస్త్రోక్తంగా శ్రీ రామలింగేశ్వర స్వామి మాంగాల్య ధారణ ఘట్టం జరగగా భక్తులు తనివి తీర తిలకించి పునీతులయ్యారు . పరిణయ శోభతో మనోహరంగా దర్శనమిచ్చిన ఆది దంపతులకు భక్తులు తలంబ్రాలు సమర్పించారు .అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దాసరి తిరుపతి గౌడ్ ,వైస్ చైర్మన్ సింగారపు కొమురయ్య, ఆలయ సిబ్బంది,మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సొసైటీ వైస్ చైర్మన్ కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం / బాన్సువాడ :** బాన్సువాడ మం డలంలోని రాం పూర్ తండాకు చెందిన దేశాయి పేట్ సొసైటీ వైస్ ఛైర్మన్ అంబర్‌సింగ్ గుండెపోటుతో మృతి చెందడంతో శుక్రవారం మాజీ డిసిసిబి ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో నాయకులు హరిసింగ్, మోహన్ నాయక్, ఎజాస్, పిట్ల శ్రీధర్, నారాయణ రెడ్డి, మోహన్ రెడ్డి, బండి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# బిల్లులు చెల్లిస్తేనే సర్వే ప్రారంభిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

బిల్లులు చెల్లిస్తేనే సర్వే కొనసాగిస్తామని వినతి పత్రం సమర్పించారు. ఈ నెల 20వ తేదీన డిఎంహెచ్‌వో కార్యాలయం ము ందు ధర్నా కార్యక్రమం చేస్తే ఒక సంవత్సరం బిల్లు మాత్రమే ఇచ్చారని, మిగిలిన రెండు సంవత్సరాల బిల్లులు దగ్గర పెట్టకుని ఆశా కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేయడం బాధాకరమన్నారు. అనేక జిల్లాల్లో లెప్రసీ బిల్లు ఇచ్చినప్పటికీ కరీంనగర్ జిల్లాలో బిల్లులు మంజూరైనట్లు కమిషనర్ నుంచి ఆదేశాలు, సర్క్యులర్స్ ఉన్నా ఇప్పటి వరకు బిల్లులు ఇవ్వలేదన్నారు. కొన్ని జిల్లాల్లో ప్రస్తుతం చేస్తున్న సర్వేకు ముందుగానే బిల్లులు ఇచ్చిన పరిస్థితి ఉందన్నారు. కానీ ఈ జిల్లాల్లో రెండు సంవత్సరాల లెప్రసీ బిల్లులను పెండింగ్‌లో పెట్టి ప్రస్తుతం లెప్రసీ సర్వే చేయాలని జిల్లా స్థాయి నుంచి కింది స్థాయి అధికారుల వరకు ఆశా కార్యకర్తలపై అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బిల్లులను విడుదల చేసి ప్రస్తుత సర్వేకు నిధులు విడుదల చేయాలని, అప్పటి వరకు సర్వేను చేయమని తెలియజేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు నగెల్లి పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి సరిత పాల్గొన్నారు.

# మొక్కజొన్నకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్ :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని వారి కార్యాలయంలో జగిత్యాల ఎంఎల్‌ఎ సంజయ్‌కుమార్ కలిసి తమ నియోజకవర్గ పరిధిలో దాదాపు 6 వేల ఎకరాల్లో మొక్కజొన్నకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం అందించారు. మొక్కజొన్న కొనుగోలులో రైతులకు ఇబ్బందులు రాకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఉగాది పండుగ తర్వాత మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు మంత్రి సానుకూలంగా స్పందించారని ఎంఎల్‌ఎ తెలిపారు.

# కొండగట్టు ఘాట్ రోడ్‌లో ప్రమాదం



**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఘాట్ రోడ్డులో గురువారం ప్రమాదం జరిగింది. కుటుంబసభ్యులు, స్థానికుల వివరాల ప్రకారం...రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట నుంచి కొండగట్టు అంజన్న దర్శనానికి వచ్చిన కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకుని టాటా ఏస్ వాహనంలో తిరుగు ప్రయాణమయ్యారు. ఘాట్ రోడ్డు దిగే సమయంలో వాహనం పైకి ఎక్కిన ఇద్దరు వ్యక్తులు ప్రమాదవశాత్తు కిందపడ్డారు. దీంతో వారికి తీవ్రగాయాలై అపస్మారక స్థితిలో ఉన్న వారిని స్థానికులు వెంటనే ఇద్దరిని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.గాయాలైన వారిని ప్రేమ్‌చంద్,సాయికృష్ణలుగా గుర్తించారు.

# చిన్నకొడప్‌గల్‌లో పశువైద్య శిబిరం



**ప్రజాపక్షం/పిట్లం :** పిట్లం మండలంలోని చిన్నకొడప్‌గల్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చిన్న కొడప్‌గల్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ పి.సంతోష్ 123 గేదెలు, ఆవులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నినర్వహించడంతో పాటు 50 గర్భకోష సమస్యలకు చికిత్స చేశారు. అదేవిధంగా 45 దూడలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. దీంతోపాటు పాడి పశువుల సంరక్షణకు రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు.

# ఇఫ్తార్ విందు ఏర్పాటు



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** మహ్మద్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీంధర్‌రెడ్డి గురువారం సాయంత్రం ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మండలంలోని తుర్కపల్లి గ్రామంలో రంజాన్ ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లీం సోదరులకు స్థానిక మస్జీదు ఆవరణలో అల్పాహారం అందించి ఉపవాస దీక్షను విరమింపజేశారు. ఆయన మాట్లాడుతూ ముస్లీంలకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, వారు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి అల్లాహ్‌ను ప్రార్థిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాములు, కృష్ణ, శంకర్, మైనార్టీ నాయకులు రషీద్, కిజర్, అమీర్, కలీం, ముషీర్, రహీం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్..



**ప్రజాపక్షం/దిలావర్ పూర్ :** గ్రామాభివృద్ధి కొరకు సర్పంచులు అప్పులు చేసి అభివృద్ధి చేస్తే చేసినా అభివృద్ధి పనుల బిల్లులు ప్రభుత్వం ఇవ్వకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది.అప్పులు చేసి అభివృద్ధి చేస్తే బిల్లులు ఇవ్వక చేసినా అప్పులకు వడ్డీలు కట్టలేక,భార్యల మేడలో ఉన్నా బంగారం కూడా తాకట్టు పెట్టినం ఇప్పుడు బిల్లులు ఇవ్వమంటే ఈ ప్రభుత్వం తమ సర్పంచులను ఎక్కడికక్కడ ముందస్తుగా అక్రమ అరెస్ట్ చేయాడాన్ని ఖండిస్తున్నాం పెండింగ్ బిల్లులు ఇవ్వక పోతే తమకు చావే శరణ్యం అనీ జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు వీరేష్ కుమార్ తెలిపారు.అరెస్టు అయిన వారిలో జెడ్పిటీసీ రమణరెడ్డి,తాజామాజీ సర్పంచులు జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు వీరేస్ కుమార్,మధుకర్,రామావత్ రవి ,భాగ్యా రావు,శ్రీనివాస్ లు ఉన్నారు.

## నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని సోఫీనగర్ కాలనీలోని నిరుపేద ట్రాన్స్ జెండర్ కుటుంబాలతో పాటు భర్త లేని వారికి స్వచ్ఛ హృదయ సేవా వికాస్ సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను బుధవారం పంపిణీ చేశారు.తమకున్న దాంట్లో కొంత దానం చేయాలని గుణంతో ఈ సంస్థ ముందుకెళ్తుందన్నారు.ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకోవాలన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ బార్ అసోసియేషన్ ఎన్నిక..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ పట్టణంలో కోర్ట్ బార్ అసోసియేషన్ ఎన్నికకు గురువారం పోలింగ్ నిర్వహించారు. బార్ అసోసియేషన్ న్యాయవాదుల 30 ఓట్లకు గాను 28 ఓట్లు పోలైనాయి.బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మంత్రజం సురేష్,జనరల్ సెక్రటరీగాపి.రాజలింగం, ట్రెజరర్గా పి.రాజు,జాయింట్ సెక్రటరీ కిపీలి కమలాకర్,లైబ్రరీ సెక్రెటరీ టి.సురేందర్ లు ఏకగీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు కమోజీ వేణుగోపాల్,షబ్బీర్ పాషాలు తెలిపారు.ఎన్నికల పోలింగ్ లో ఎ.ఎస్ఐ లక్ష్మి నారాయణ హెడ్ కానిస్టేబుల్ దేవిచంద్ నాయక్లు బందోబస్తు నిర్వహించారు.

# ఫ్లెక్సీ తయారీదారుల నుంచి టెండర్లకు ఆహ్వానం

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్..



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** రైతు రుణమాఫీ,రైతు భరోసా లబ్ధిదారుల వివరాలను ప్రదర్శించుటకు ఫ్లెక్సీ తయారీదారుల నుంచి టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామాలలో రైతు రుణ మాఫీ,రైతు భరోసా పథకాలలో లబ్ధిపొందిన వారి వివరాలను గ్రామపంచాయతీ కార్యలయాలు,ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలలో ప్రదర్శించేందుకై ఫ్లెక్సీ తయారీదారుల నుంచి టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.6*3 సైజులలో ఒక ఫ్లెక్సీలో దాదాపు 35 నుంచి 40 మంది రైతుల పేర్లు ప్రచురిచవలసి ఉంటుందన్నారు.దాదాపు 2000 ఫ్లెక్సీలు అవసరమగునని,ఒక్కొ ఫ్లెక్సీ గరిష్ట ధర 350 రూ పాయలుగా నిర్ణయించామన్నారు.ఆసక్తి గలవారు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి,నిర్మల్ పేరు మీద పదివేల రూ పాయల డీడీని(ఎస్బిఐ బ్యాంకు) తీసి సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయాల ప్రాంగణంలోని మొదటి అంతస్తులో గ ల 27వ నంబరు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం లో ఈనెల 27వ తేదీ నుంచి 29 వరకు మధ్యాహ్నం 2 గంటల లోపు అన్ని పని వేళలలో జీఎస్టీ పత్రాలతో కలిపి సమర్పించాలని తెలిపారు.29వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు టెండర్ దాఖలు చేసిన వారందరి సమక్షంలో టెండరు ఖారారు చేయబడునని అదనపు కలెక్టర్ తెలిపారు.

## బాల్యవివాహాలు,ఫోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమం..



**ప్ర.జాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులకు గురువారం బాల్య వివాహ ముక్త్ భారత్,చైల్డ్ హెల్ప్ లైన్ 1098,పోక్సో చట్టల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అంగన్వాడీ సూపర్వైజర్ మంజుల తెలిపారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ పిల్లలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలను వినియోగించుకోవాలని వారి హక్కులకు ఎటువంటి భంగం కలిగిన ఈ 1098 నెంబర్ కి కాల్ చేసి వాటి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.అదే విధంగా ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపు మేరకు భారతదేశాన్ని బాల్య వివాహ ముక్తభరత్ గా మార్చాలని కోరారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల,మాట్లాడుతూ చిన్న పిల్లల పెళ్లిల వల్ల జరిగే అనర్థాల గురించి,పిల్లల లో గుడ్ టచ్,బ్యాడ్ టచ్ గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఏ రజిత,ఉపాధ్యాయ సిబ్బంది,డిసిపియు ఎన్ఐసి వినోద్,సోషల్ వర్కర్ రవికాంత్,అంగన్వాడీ టీచర్స్,విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం మార్చి కుట్ర చేస్తున్న బిజెపి :ఎంబరి రాజేశ్వర్



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ ఎమ్మెల్యే వేద్మ బొజ్జు పటేల్ అదేశాల మేరకు జై బాపుజైభీమ్ సంవిధాన్ కార్యక్రమంపై నాయకులు,కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ఖానాపూర్ ఇంచార్జ్ ఏంబరి రాజేశ్వర్ అధ్యక్షత వహించారు.నిర్మల్ నుంచి అయ్యన్న గారి పోశేట్టి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏంబరి రాజేశ్వర్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర పన్నుతుందని,దీంతో 145 కోట్ల మంది ప్రజలకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు.రాజ్యాంగాన్ని మార్చేందుకు జరుగుతున్న కుట్రపై గ్రామ గ్రామాన తిరుగుతూ వివరించేందుకే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.రాష్ట్రంలోని గ్రామ గ్రామాన తిరుగుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కంకణ కట్టుకోవాలని సూచించారు.జిల్లా కాంగ్రెస్ నాయకులతో రాజ్యాంగాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దయానంద్,పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం మార్కెట్ కమిటీవైస్ చైర్మన్ అబ్దుల్ మాజీ,ఎస్ఎస్ చైర్మన్లు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,ఆఇనంద్ శ్రీనివాస్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు చౌకత్ పాషా,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచ్ లు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన..

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** సారంగాపూర్ మండలంలోని కౌట్ల బి శాంతినగర్ నుండి పెద్దమ్మ గుడి వరకు 30 లక్షల తో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది.మండల బిజెపి నాయకులు సాదు రామ్ రెడ్డి సత్యపాల్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు అభివృద్ధి గ్రామ ప్రజలకు అనేక ప్రయోజనాలు అందించనున్నదని రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు రాజారెడ్డి,వంగ దయాకర్ రెడ్డి,మంద నరసయ్య,భీమన్న,పున్న సాయందర్ ఆడే ప్రభాకర్,రవి,గోవింద్ చిన్న రాజారెడ్డి,బుజ్జన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘ తైబజార్ వేలం నిర్వహణ..


**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ పట్టణంలో గల తైబజార్( అంగడి బజార్) వేలం నిర్వహించుట.పట్టణంలో ప్రతి బుధవారం,ఆదివారం వారసంత జరుగుతుంది.ఇట్టి వారసంత 2025–26 గాను బహిరంగ వేలం 29 తారీకు బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించబడునని,ఇందుకు గాను వేలంలో పాల్గొనేవారు పురపాలక సంఘం ఖానాపూర్ నందు లక్ష రూపాయల డిడి తీసి పురపాలక కార్యాలయంలో కమిషనర్కి అందజేయాలని,తైబజార్ వేలంపాట 3 లక్షల నుండి మొదలవుతుందని,వేలంలో నెగినవారు,వేలం పాడిన దాంట్లో సగం డబ్బులు చెల్లించాలసి ఉంటుందని తెలిపారు.ఇట్టి వేలంకు ఆసక్తి ఉన్న వారు 28 తారీకు లోపు దరఖాస్తు లు అందజేసి వేలంలో పాల్గొనావచ్చును అని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

## విద్యుత్ బిల్లులను యాప్ ద్వారా చెల్లించండి..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ప్రపంచంలో రోజు రోజుకు డిజిటల్ యుగంగా మారుతున్నా తరుణంలో,విద్యుత్ వినియోగదారులు,విద్యుత్ బిల్లులను టిజిఎన్పిడిసిఎల్ యాప్ ద్వారా బిల్లులు చెల్లించి సమయాన్ని ఆదా చేసుకోగలరని నిర్మల్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి.సుదర్శనం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల వారి విద్యుత్ బిలుల్లు టీజీఎస్పీడీసీఎల్ యాప్ ద్వారా చెల్లించడం చాలా సులభం,సురక్షితం,సౌకర్యవంతమన్నారు. ముందుగా తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లో ప్లే స్టోర్ కి వెళ్లి టిజిఎన్పిడిసిఎ టైప్ చేసి డౌన్లోడ్ చేసుకోవాలి.అనంతరం టీజీఎస్పీడీసీఎల్ యాప్ లో వెళ్లి వినియోగదారుని యూనిక్ సర్వీస్ నంబర్ నమోదు చేసుకొని బిల్లు చెల్లించవచ్చని తెలిపారు.ఇలా ప్రతి నెల జెనరేట్ అయ్యిన బిల్లు తాలుకు సమాచారం ఆటోమేటిక్ వస్తుంది.ఇది ఇంట్లోనే ఉండి కేవలం రెండునిమిషాల వ్యవధిలో చెల్లించవచ్చు ఇలా నెల వారి విద్యుత్ బిల్లులు చెల్లించడం వలన చెల్లించిన తాలూకు పూర్వ సమాచారం అందులో చూసుకోవచ్చని తెలిపారు.

# యుడిఐడి కార్డుల పంపిణీ కోసం అర్హుల ఎంపిక

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** జిల్లాలో ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల (యూడిఐడి కార్డుల) పంపిణీ కోసం అర్హుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.గురువారం హైదరాబాదు నుంచి సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్,పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి సెక్రటరీ లోకేష్ కుమార్ తో కలిసి జిల్లాల కలెక్టర్లు,సంబంధిత శాఖల అధికారులతో యుడిఐడి కార్డులు, ఇందిరా మహిళా శక్తి పెట్రోల్ బంకుల ఏర్పాటు,ప్రమాద బీమా మంజురు.ఏకరూప దుస్తుల తయారీ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు.సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ,అన్ని జిల్లాల్లో ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులను జారీ చేసేందుకై అర్హుల గుర్తింపు ప్రక్రియను ప్రారంభించాలన్నారు.యుడిఐడి కార్డులను పొందేందుకై దివ్యాంగులకు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు.వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికి ఏకరూప దుస్తులను పంపిణీ చేసేందుకై,ఎస్.హెచ్.జి సభ్యులచే ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియను ప్రారంభించాలన్నారు.ఇందిరా మహిళా శక్తి పెట్రోల్ బంకులు,విద్యుత్ వాహనాల ఛార్జింగ్ కేంద్రాలు, మహిళా శక్తి బజార్ లు ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాలను గుర్తించాలన్నారు.మహిళా శక్తి బజార్లలో గుర్తించాలన్నారు.మహిళా శక్తి బజార్లలో ఆయా జిల్లాలలో స్థానికంగంగ తయారయ్యే లభ్యమయ్యే వస్తువులను,మహిళా సంఘాలచే తయారు చేయబడిన వస్తువులను ఒక చోటికి చేర్చి విక్రయించాలన్నారు.ప్రమాదవశాత్తు మరణించిన మహిళా సంఘాల సభ్యులకు సంబంధించిన భీమా డబ్బులను మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టానలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ,యుడిఐడి కార్డుల మజూరు కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇప్పటికే నమోదు చేసుకున్న దివ్యాంగులకు సమాచారం అందించి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో యుడిఐడి కార్డుల నమోదు శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.యూడిఐడివ కార్డుల ప్రక్రియపై సందేహాలను తొలగించేందుకు హెల్ప్ డెస్క్ను ఏర్పాటు చేశామన్నారు.మహిళా శక్తి పెట్రోల్ బంకులు,విద్యుత్ వాహనాల ఛార్జింగ్ కేంద్రాలు,ఏర్పాటు చేసేందుకై అనువైన స్థలాలను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సంవత్సరం నుంచి ఐకెపికి అదనపు వరి కొనుగోలు కేంద్రాలను కేటాయించడంతో పాటు సిబ్బందికి శిక్షణను అందించనున్నామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్లు ,ఆర్డీవో రత్నకళ్యాణి,ఇన్ ఛార్జ్ డిఆర్డిఓ శ్రీనివాస్,మెప్మా పీడీ సుభాష్,డిఎస్ఓ కిరణ్ కుమార్,డిఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్ ఇతర అధికారులు,సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ట్రాక్‌పై బైకర్‌ల ఫీట్లు.. ట్రాక్ దాటేందుకు పాట్లు



**ప్రజాపక్షం/ఎడపల్లి:** రైల్వే ట్రాక్ పై బైకర్ ల ఫీట్లు ప్రదర్శిస్తూ ట్రాక్ దాటేందుకు పాట్లు పడుతున్నారు. గమ్యానికి చేరుకోవాలంటే ట్రాక్‌పై కష్ట పడుతూ బైక్‌లను దాటిస్తున్నారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. రైల్వే స్టేషన్లలో, రైల్వే ట్రాక్ లు దాటేటప్పుడు ప్రజలు సురక్షితంగా ఉండాలని భారతీయ రైల్వేలు పదే పదే సలహా ఇస్తున్నాయి. అయితే, ఈ హెచ్చరికలను తరచుగా పట్టించుకోకపోవడంతో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో బోధన్‌నిజామాబాద్ ప్రధాన రహదారిపై గల రైల్వే ట్రాక్ మరమ్మత్తులు గత రెండు రోజులుగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో రైల్వే గేటును తాత్కాలికంగా మూసివేశారు. దీంతో అటుగా రాకపోకలు సా గించే వాహనదారులు ప్రత్యామ్నయ మార్గాల ద్వారా వెళ్లాలని రైల్వే అధికారులు సూచిస్తూ సాటాపూర్ గేటు వద్ద సూచికలను ఏర్పాటు చేశారు. అయితే స్థానికులు అవేమి పట్టించుకోకుండా నయాబాది నుంచి గ్రామంలోకి బైక్‌పై వెళ్లేందుకు ప్రత్యామ్నయం మార్గం ద్వారా దూరమవుతుందని మరమ్మతులు కొనసాగుతున్నా రైల్వే ట్రాక్‌పై నుంచి దాటుతున్నారు. బైక్‌లతో ట్రాక్ పై నుంచి దాటేందుకు ఫీట్లు ప్రదర్శిస్తున్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో



**ప్రజాపక్షం/బోధన్:** ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ఇసుక రవాణా చేపడితే చర్యలు తప్పవని ఇసుక రవాణా దారులకు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో హెచ్చరించారు. గురువారం బోధన్ మండలంలోని సిద్ధాపూర్ గ్రామం ఇసుక క్వారీ ని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇసుక ట్రాక్టర్ టిప్పర్లను పరిశీలించారు. ఇసుక ట్రాక్టర్, టిప్పర్ యజమానులు తప్పనిసరిగా ప్రభుత్వ ఆనుమతుల పొందాలని సూచించారు. వే బిల్ లేకుండా ఓవర్ లోడ్‌తో ఇసుక వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ట్రాక్టర్ టిప్పర్ యాజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## సర్వర్ డౌన్.. క్యాస్ట్, ఇన్‌కమ్‌లకు ఆటంకం



**ప్రజాపక్షం/ఎడపల్లి::** తెలంగాణ ప్రభుత్వం యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంకు ఆన్‌లైన్ కోసం దరఖాస్తులకు ఆహ్వానం పలుకుతోంది. ప్రస్తుతం వివిధ యూనిట్ల ఏర్పాటుకు రుణాల కోసం యువకుల నుంచి దరఖాస్తుల స్వీకరణ జరుగుతున్నాయి. వీటికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. అలాగే క్యాస్ట్, ఇన్కమ్ పత్రాలను ఆన్‌లైన్‌లోనే అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. అయితే గత నాలుగు రోజులుగా సర్వర్లు మొరాయిస్తుండటంతో సమయానికి క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్లు అందడం లేదు. రుణాల ఆన్‌లైన్ కోసం వచ్చే నెల 5వ తేది వరకు మాత్రమే గడువు ఉంది. సర్వర్ల మొరాయింపుతో సకాలంలో సర్టిఫికెట్లు అందతాయో లేదోనని లబ్ధిదారులు హైరానా పడుతున్నారు. సమయానికి ఆయా పథకాలకు దరఖాస్తు చేసుకోగలమా..? లేదా..? అనే ఆందోళన వారిలో కనిపిస్తోంది. ఆయా ధ్రువపత్రాలు అప్లోడ్ చేస్తే గాని రుణాలు పొందేందుకు అవకాశముందని, లేని పక్షంలో రుణాలకు అర్హతకు అవకాశం లేదని ఆందోళన చెందుతున్నారు.

## బాన్సువాడలో ఒకేదేశం ఒకే ఎన్నికపై కార్యకర్తలకు దిశా నిర్దేశం



**ప్రజాపక్షం / బాన్సువాడ :** ఒకే దేశం ఒకే ఎన్నికపై బాన్సువాడ పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో గురువారం రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఒకేసారి దేశం మొత్తం ఎన్నికలు పెట్టడం వల్ల డబ్బు వృధా కాకుండా, దేశంలో ఒకే సారి ఎన్నికలు జరగడం వల్ల అభివృద్ధి జరుగుతుందని కార్యకర్తలు ప్రజలకు ఒకే దేశం ఒకే ఎన్నికపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీనివాస్, దత్తు, సంతోష్ పటేల్, సాయిరెడ్డి, శివకుమార్, రాము, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్ల కోసం బారులు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాల నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీని కోసం యువత క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్స్ కోసం మీ సేవ కేం ద్రాల వద్ద బారులు తీరుతున్నారు. ఏప్రిల్ 5వ తేది చివరి తేది కాగా ఎంపికైన వారికి యూనిట్ కు రూ. 50వేల నుంచి రూ. 4లక్షల వరకు రుణాలు ఇవ్వనున్నారు.

## నేరుగా ఇంటికే భద్రాచలం రాములోరి కల్యాణ తలంబ్రాలు



ప్రజాపక్షం/ఎడపల్లిఃభద్రాచలం శ్రీ రామ నవమి తలంబ్రాలను భక్తుల ఇళ్లకు పంపించేందుకు తెలంగాణ పోస్టల్ సర్కిల్ ప్రత్యేక సేవ అందిస్తుందని జాన్కంపేట్ బీపీఎం, ఏబీపీఎం మనోజ్, శ్రీకాంత్ లు తెలిపారు. ముత్యాల తలంబ్రాల కోసం రూ. 150 అంతరాలయ అర్చన, కల్యాణ తలంబ్రాల కోసం రూ.450 భక్తులు స్థానిక పోస్టాఫీస్ ద్వారా చెల్లించి ఏప్రిల్ 1వ తేదిలోగా బుక్ చేసుకోవచ్చని వారు పేర్కొన్నారు. భద్రాచలం నుంచి నేరుగా భక్తుల ఇంటికే తలంబ్రాలు చేరుకుంటాయన్నారు.

## ఇఫ్తార్ విందుతో ముస్లిం ఎస్‌సి, బిసిల ఐక్యతకు మార్గం



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** పట్టణ కేంద్రంలోని సైదాబాద్ కాలనీలో గురువారం సాయంత్రం డాక్టర్ అంబేడ్కర్ యువజన సంఘం, జమాతే ఇస్లామి హింద్ సంయుక్తంగా ఇఫ్తార్ విందు కార్యక్రమం ఆర్మూర్‌లోని షాదీఖానా హాల్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు ఒకరినొకరు ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సామాజిక ఉత్సవాల్లో పాల్గొంటూ, అదేవిధంగా తమ వర్గ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సామాజిక ఆర్థిక సమస్యలపై కలిసి ఉద్యమించాలని కోరారు. మరోవైపు సమాజంలో సకలసామరస్యత కోసం ప్రజాస్వామ్య వాతావరణ నిర్మాణం కొరకు సమష్టిగా కృషి చేద్దామని ప్రముఖులు సంకల్పించారు. కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ గంట సదానందం, దళిత నాయకులు శెట్పల్లి నారాయణ, జర్నలిస్టు మామిడి రాజు, జాంబవ చమార్, కొక్కర గంగాధర్, సంగం అశోక్, కాపు రాజన్న, సురేష్ వగ్మారే, తదితరులున్నారు.

## చలివేంద్రం ప్రారంభం



**ప్రజాప్రక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ధర్పల్లి మండల కేంద్రంలో నూతన బస్టాండ్ ఆవరణలో శ్రీ మణికంఠ మినరల్ వాటర్ ప్లాంట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించామని నిర్వాహకులు సబ్బని గిరిధర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ బాలకృష్ణ విచ్చేసి చలివేంద్రం ప్రారంభించి మాట్లాడారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చటం అభినందనీయమన్నారు. ధర్పల్లి బస్టాండ్‌కు వచ్చే ప్రయాణీకులకు చుట్టుపక్కల ప్రజలకు వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు మినరల్ వాటర్‌ను అందించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేశామని ప్రజలకు, ప్రయాణీకులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో చిలుక రాజేశ్వర్, ఆర్టీసీ బస్టాండ్ కంట్రోలర్ గంగాధర్, చాట్ల ప్రణీత్, సందీప్ పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణ దరఖాస్తుకు ఈ నెల 31 ఆఖరు



**ప్రజాపక్షం/ఎడపల్లిః** ప్రభుత్వం యాంత్రీకరణ కొరకు వ్యవసాయ శాఖ ద్వారా ఈ నెల 3వ తేది లోపు దరఖాస్తులు స్వీకరించబడతాయని ఏఓ సిద్ధిరామేశ్వర్ పేర్కొన్నారు. యాంత్రీకరణలో భాగంగా ఆసక్తి ఉన్న మహిళా రైతులు స్థానిక రైతు వేదికలలో అప్లికేషన్ ఫామ్ నింపి ఇవ్వాలని, 40శాతం సబ్సిడీ పై కేవలం మహిళా రైతులకు మాత్రమే ఈ స్కీమ్ వర్తింపబడుతుందన్నారు. దరఖాస్తుదారులు ఒక ఎకరం భూమి కలిగి ఉండాలని, రైతు యొక్క పాస్‌బుక్, ఆధార్ కార్డు, అప్లికేషన్ ఫామ్, ఫోటోలు కలిపి మూడు సెట్లుగా ఇవ్వాలని అన్నారు.

## ముందస్తు అరెస్టుపై ఖండన

ప్రజాపక్షం/దుగ్గొండి: మాజీ సర్పంచులను ముందస్తు అరెస్టు చేసి దుగ్గొండి, నల్లబెల్లి, నెక్కొండ, ఖానాపురం, నర్సంపేట పోలీస్‌స్టేషన్లలో నిర్బంధించడం తగదని మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు నాలుగైదు సార్లు బీఆర్‌ఎస్‌వీ నాయకులను అరెస్టు చేయడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ మాజీ సర్పంచులకు, నాయకులకు భయపడుతున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం, పరిపాలన వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. మండలంలో 34 మంది సర్పంచులు ఉన్నా తనను ఒక్కడితే టార్గెట్ చేసి అరెస్టు చేయడం వెనుక మతలబు ఉందన్నారు. తనను మానసికంగా ఇబ్బంది పెట్టవద్దని కోరారు.

## లూయిస్ అంధుల పాఠశాలలో అన్నదానం

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: గ్లోబల్ స్టార్ రాంచరణ్ 39వ జన్మదిన సందర్భంగా అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు రవణం స్వామినాయుడు ఆదేశాల మేరకు మెగా ఫ్యామిటీకి వారధిగా మెగాస్టార్ చిరంజీవి అభిమానులు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొక్క నిరంజన్ గురువారం లూయిస్ అంధుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అఖిల భారత చిరంజీవి యువత ఉపాధ్యక్షుడు కరాటే ప్రభాకర్, తెలంగాణ రాష్ట చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శి బేడిద వీరన్న, తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత కార్యదర్శి పుల్ల రమేశ్, రాంచరణ్ యువత వరంగల్ జిల్లా సిటీ ప్రెసిడెంట్ కస్తూర్తి శివ, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ రాజేష్, బీజేపీ 3వ డివిజన్ అధ్యక్షుడు వడ్డమాన కోట తిరుపతి, చిరంజీవి ఫ్యాన్స్ సీనియర్ నాయకుడు బైరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయాలి

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: జిల్లాలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుచేయాలని కోరుతూ మాదిగ మేధావుల ఫోరం జనగామ కో ఆర్డినేటర్ యాసారపు కరుణాకర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం కరుణాకర్ మాట్లాడుతూ హైదరాబాద్, హన్మకొండ మధ్యలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుచేసే ఇక్కడి నిరుద్యోగుల ఆకాంక్షను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం జనగామ అధ్యక్షుడు గొంగల్ల కుమార్, మేకల సమ్మయ్య, మహ్మద్ అబ్దుల్ గఫార్, జేరిపోతుల రఘు, తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ళఫారం పరిశీలన

ప్రజాపక్షం / వేలేరు : వేలేరు గ్రామశివారులోని వివిధ రైతుల వ్యవసాయ బావులవద్ద ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరైన కోళ్ళ ఫారం షెడ్, అజోల గడ్డిపెంపకం కోసం కుండీల నిర్మాణాన్ని గురువారం వేలేరు మండలఅభివృద్ధి అధికారి లక్ష్మీ ప్రసన్న పరిశీలించారు. ఎంపిడిఓ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని, వేలేరు గ్రామానికి చెందినకూరపాటిశ్రీనివాస్‌కు కోళ్ళ ఫారం మంజూరు కాగా శ్రీనివాస్ తన వ్యవసాయభావివద్ద నిర్మించుకుంటున్న కోళ్ళ ఫారంను,అదేవిధంగా సూత్రపు రమేష్ వ్యవసాయ బావివద్ద పశువుల దాన కోసం అజోల పెపకోసం నిర్మిస్తున్న కుండీలను పరిశీలించారు.

# ఆకట్టుకున్న గ్రాడ్యుయేషన్ డే




ప్రజాపక్షం/గణపురం: గణపురం మండల కేంద్రం లోని ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్లో గురువారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే, ఓపెన్ హౌస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నర్సరీ ఎల్ కేజీ యూకేజీ విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ ప్రోగ్రాం అకాడమీ లో బోధించిన పాఠ్యాంశాలు చార్ట్స్ డెమో ప్రదర్శనలు వివిధ కృత్యాలు రైమ్స్ తల్లిదండ్రులు వారి పిల్లలు స్వయంగా చాట్ లోని ప్రయోజనాలు అడిగి తెలుసుకున్నారు. విద్యా విధానంలో విద్యార్థులకు టీచర్స్ ట్రైనింగ్ పిల్లల విద్యా కౌశలాలు మెరుగుపరచడానికి ప్రైమరీ టీచర్స్ తల్లిదండ్రుల సమక్షంలో అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులు పిల్లలమెరుగైన విద్యాభ్యాసం చాలా బాగున్నాయని ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. ప్రైమరీ టీచర్ సహాయంతో యజమాన్యం కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు ఎల్ కేజీ యూకేజీ కిండర్ గార్డెన్ విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. అనంతరం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం తద్వారా విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలు డిగ్రీలు మెడల్స్ ప్రధానం చేశారు పాఠశాల ట్రీపెయిడ్ టీచర్స్ పేరెంట్స్‌ని సాధారణంగా ఆహ్వానించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, పిల్లలకు మొబైల్ ఫోన్ ఇవ్వడం వల్ల మానసికంగా శారీరకంగా కృంగిపోయి వ్యాధులు వస్తున్నాయని వాటినీ తల్లిదండ్రులు పిల్లలకు దూరంగా ఉంచాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ల్యాదల్ల యాదగిరి గౌడ్, పబ్బ శంకర్ గౌడ్, సుంకరి జగ్గా రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పునరుత్పాదక శక్తి వనరుల వినియోగంతోనే భవిత

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: పునరుత్పాదక శక్తి వనరుల వినియోగంతో పచ్చని భవిష్యత్తుకు మార్గం సుగమం అవుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం మండలంలోని ఓబుల్ కేశవాపూర్ గ్రామంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో యూత్ ఆఫ్ ఇండియా ఎన్జీవోస్ సంస్థ ఆధ్వర్యంలో మైక్రో గ్రిడ్ సౌర ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ ఈ ప్రాజెక్టుతో ప్రజల జీవన నాణ్యత మెరుగుపరచడమే గాకుండా పునరుత్పాదక శక్తి వనరుల వినియోగంతో పచ్చని భవిష్యత్తుకు దోహదపడుతుందన్నారు. డీఈవో రమేష్, పాఠశాల హెచ్ఎం వీరాంజని, యూత్ ఆఫ్ ఇండియా ఎన్జీవోస్ సంస్థ సభ్యులు శైలేష్, సాయి, రాజు, చంద్రశేఖర్, సేల్స్‌ఫోర్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీ సభ్యులు సంకేత్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ జీవితంలో ఓ భాగం



ప్రజాపక్షం/గణపురం: పదవి విరమణ అనంతరం ప్రతి ఒక్కరూ ప్రశాంత జీవితం గడపాలని ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య అన్నారు. గురువారం ధర్మరావుపేటలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తూ పదవీ విరమణ పొందిన తిప్పని కృష్ణమూర్తి గౌడ్ పదవి విరమణ వేడుకలు మండల కేంద్రం లోని నలంద ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య మాట్లాడుతూ, సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని ఆ వృత్తికి వన్నెతెచ్చిన వ్యక్తిగా కృష్ణమూర్తి నిలుస్తారని అన్నారు. ఇంతకాలం కష్టపడి పనిచేసిన ఆయన పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. సమావేశం అనంతరం వివిధ ఉపాధ్యాయ, సంఘాల నేతలు, రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు గ్రామ ప్రముఖులు కృష్ణమూర్తి గౌడ్ ను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పదవి విరమణ కార్యక్రమంలో బాలాజీ రవి సభా కార్యక్రమాలు నిర్వహించగా భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి ప్రధాన కార్యదర్శి తిరుపతి, ప్రాథమిక పాఠశాల గణపురం ప్రధానోపాధ్యాయులు దూలం కుమార్ స్వామి గౌడ్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బోనాల రాజమౌళి, రిటైర్డ్ డాక్టర్ శ్యాంసుందర్ మాజీ ఎంపిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్, డిటిఎఫ్ బాధ్యులు వీరయ్య జెడ్పిహెచ్ఎస్ జంగేడు పీజీహెచ్ఎం అశోక్ , మామిండ్ల మల్లికార్జున గౌడ్, ఇమ్మడి వెంకన్న,బంధుమిత్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేరుకే చలివేంద్రం..తెరిస్తే ఖాళీ కుండలు




ప్రజాపక్షం/ఆత్మకూరు:ఆత్మకూరు మండల కేంద్రంలో బస్టాండ్ సమీపంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం అట్టహాసంగా ప్రారంభించారు. ప్రారంభ రోజు నిండు చెరువులా కళకళలాడిన చలివేంద్రం ఆ తర్వాతి రోజు నుంచి నీరు లేక వెలవెలబోతూ ఉన్నది. దాహార్తిలో ఉన్న మనుషులు చలివేంద్రం వద్దకు వచ్చి మూతలు తీయడం, చూడడం, పోవడం జరుగుతున్నది. పై అధికారుల మెప్పుకోసం చలివేంద్రం పెట్టిండ్రు అంటూ గ్రామ పంచాయతీ అధికారులను తిట్టుకుంటూ శాపనార్థాలు పెడుతున్నారు. పై అధికారుల మెప్పుకోసం, పేపర్లో ఫోటోల పోజు కోసం తప్ప ప్రజల దాహార్తిపై అధికారులకు సోయి లేదని గ్రామ ప్రజలు ప్రయాణికులు మండలానికి వచ్చిన వివిధ గ్రామాల ప్రజలు అంటున్నారు. ఇకనైనా అధికారులు శ్రద్ధ వహించి చలివేంద్రాన్నినిర్వహించి దాహార్తి తీర్చాలనిప్రజలు కోరుకుంటున్నారు.

## హైకోర్టు న్యాయమూర్తి నరసింహారెడ్డి సోదరుడి మృతి

ప్రజాపక్షం/నెక్కొండ:వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో హైకోర్టు న్యాయమూర్తి లింగాల నరసింహారెడ్డి సోదరుడు లింగాల యాదవ రెడ్డి గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. యాదవ్ రెడ్డి మృతితో కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి, సిపిఐ, అన్ని రాజకీయ పక్ష లనేతలు యాదవ రెడ్డికి నివాళులర్పించారు. లింగాల యాదవ రెడ్డి హైకోర్టు న్యాయమూర్తి లింగాల నర్సింహారెడ్డి స్వయాన సోదరుడు వీరి ఇరువురి స్వగ్రామము సంగెం మండలం గవిచర్ల కాగా గత కొన్ని సంవత్సరాల క్రితం నెక్కొండ మండల కేంద్రంలో స్థిరపడిపోయిన యాదవ రెడ్డి, మృతుడు యాదవ రెడ్డికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు , వీరందరికీ వివాహం అయినది,భార్య విజయలక్ష్మి ఉన్నారు.

## వ్యవసాయ యంత్రాలకు దరఖాస్తు

ప్రజాపక్షం/నెక్కొండ: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని మహిళా రైతులు సబ్సిడీపై ప్రభుత్వం అందించే వ్యవసాయ యంత్రాలకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగరాజు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2024–25 ఆర్థిక సంవత్సరానికి (ఎస్ఎంఎఎం) లో భాగముగా రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై అందించే వ్యవసాయ యంత్రాలకు మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని, 28 మార్చిలోపు ఆయా గ్రామాలకు సంబంధించిన మండల వ్యవసాయ విస్తరణ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు.

## ఆత్మహత్యాయత్నం భగ్నం

ప్రజాపక్షం/నెక్కొండ: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా రైలు పట్టాలపై ఆత్మహత్య యత్నానికి పాలు పడిన వ్యక్తిని నెక్కొండ పోలీసులు అడ్డుకున్నారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మానుకోట జిల్లా కేసముద్రం మండలం కోమటిపల్లి తండకు చెందిన బానోతు రమేష్ కుటుంబ తగాదా తో జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించగా 100 కి ఎవరో సమాచారం ఇయ్యగా విషయం తెలుసుకున్న నెక్కొండ పోలీస్ కానిస్టేబుల్ సాంబయ్య హోంగార్డు రాజులు వెంటనే పట్టాలపై పడుకున్న రమేషు ను అడ్డగించి పోలీస్ స్టేషన్ తరలించగా ఎస్సై మహేందర్ రమేష్ తల్లి బానోతు కమలమ్మ ,తండ్రి బానోతు బీమా, భార్య బానోతు సున్నితలను పిలిపించి కౌన్సిలింగ్ జరిపి రమేష్ ను కుటుంబ సభ్యులకు అప్పగించారు. కానిస్టేబుల్ సాంబయ్య, హోంగార్డు రాజు లను ఎస్ఐ మహేందర్ అభినందించారు.

## రాష్ట్ర మహసభల కరపత్రం ఆవిష్కరణ

ప్రజాపక్షం/ నర్సంపేట : ఏప్రిల్ 5న నారాయణపేటలో జరిగే తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీవర్కర్స్ యూనియన్ రాష్ట్ర 2వ మహాసభను జయప్రదం చేయాలని టియుసిఐ జిల్లా కార్యదర్శి అద్దూరి రాజు అన్నారు. గురువారం తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ అనుబంధం) నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామ పంచాయతీ ఆవరణలో కరపత్రాల ఆవిష్కరణ జరిగింది. ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల కు అండగా నిలిచి వాళ్ల సమస్యలు, డిమాండ్ల సాధనకోసం ఉద్యమి స్తున్నారు. పంతగి రాజు, దడిగొప్పుల రవి, రమేష్, రాజు, అశోక్, శారీ, జవహర్‌లాల్, శ్రీనుతదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్ పరిధిలో బోర్డులు

ప్రజాపక్షం / వేలేరు : పోలీస్‌శాఖ ఉన్నత అధికారుల ఆదేశానుసారం వేలేరు పోలీస్ స్టేషన్ పరిధికి సంబంధించిన హద్దుబోర్డులను ఎస్సై ఎ సురేష్ బుధవారం ఏర్పాటు చేశారు,ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీస్‌శాఖ ఉన్నత అధికారుల ఆదేశానుసారం వేలేరు పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన సైన్‌బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు కార్యక్రమంలో కానిస్టేబుల్ ఉప్పలయ్య,హోంగార్డు సంపత్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి భరోసా

ప్రజాపక్షం/మంగపేట: తిమ్మంపేట గ్రామానికి చెందిన దుర్గం సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ చైర్మన్ ఏడు నూతుల ఈశ్వర్ చంద్ శర్మ ఆదేశాలమేరకు మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యం ఐదు లీటర్ల మంచి నూనె నిత్యావసర వస్తువులు అందజేశారు.